## జడ్.పి.హెచ్.ఎస్ లో ఘనంగా సరస్వతి దేవి విగ్రహావిష్కరణ...


-4లో

పాఠశాలలకు పూర్వపు విద్యార్థుల సహాయ సహకారాలు అవసరం....

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయి మాస్టర్.....

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# జోన్ 8 పట్టణ ప్రణాళిక విభాగంలో హైటెక్ దోపిడి!


## రూల్స్‌కు వ్యతిరేకంగా ఆక్యుపెన్సీ ఇష్యూ చేసిన టౌన్షైన్ అధికారులు!

- ఆక్యుపెన్సీ ఇచ్చేందుకు రూ.20 లక్షలు వసూళ్లు చేశారనే ఆరోపణలు!
- జివిఎంసి ఖజానాకు రూ.30 నుంచి రూ.40లక్షల్లో గండి!
- 60 ప్లాట్లల్లో 35 రెసిడెన్సియల్..25 కమర్షియల్ షాపులు కట్టినవైనం!
- అర్హతకాని బిల్డింగ్‌కు ఆక్యుపెన్సి ఇచ్చిన సిసిపి, డిసిపి, ఏసిపి, టిపిఓ అధికారులు!
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు!

**వేపగుంట, పెన్‌పవర్, జూన్ 8 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, పట్టణ ప్రణాళిక విభాగంలో మితిమీరిన అవినీతి రాజ్యం ఏలుతోంది. ఇక్కడ అవినీతి గురించి ఎంత చెప్పుకున్న తక్కువే..అవినీతికే ఆజ్యం పోస్తున్నారనడం వాస్తవ స్వతం. జివిఎంసి ఖజానాకు రావాల్సిన కోట్ల రూపాయల పన్నులు సొంత జేబుల్లోకి మళ్లించుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు లీలలు ఏమిటో ఈ శీర్షికలో తెలుసుకుందాం.

### టౌన్‌ప్లాన్ నుంచి తీసుకున్న అనుమతులు..

జివిఎంసి, జోన్ 8, వార్డు సచివాలయం 494 పరిధి, చినముషిడివాడ, బిఆర్‌టిఎస్ రోడ్డుకు ఆనుకొని సర్వేనెం.123/2, బిప.నెం.1086/2189/బి/జెడ్6/సిడిఏ/2018, ›G5, పద్మనిధి ప్రమోటర్స్ మరియు డవలప్‌ర్స్ పేరుతో నిర్మిస్తున్న రెసిడెన్సియల్ అపార్టుమెంట్‌కు సెల్లార్‌లో పార్కింగ్ వదిలి 60 ప్లాట్లకు అనుమతులు తీసుకున్నారు.



**Greater Visakhapatnam Municipal Corporation**
**TOWN PLANNING DEPARTMENT**
**OCCUPANCY CERTIFICATE**

| | | | | |
|---|---|---|---|---|
| Ref | Building Permit / Proceedings No. | 1086/2189/B/Z6/CDA/2018 | Date | : 27 June, 2022 |
| | File No. | 1086/2189/B/Z6/CDA/2018/OC1 | Date | : 19 June, 2024 |
| | Building Commencement Notice submitted by the Applicant | | Date | : 01 September, 2019 |
| | Building Completion Notice submitted by the Applicant | | Date | : 14 October, 2023 |
| Ref :1 | Previous Building permit order NO. : 1086/2189/B/Z6/CDA/2018 dated: 24 August, 2019 | | | |

The Owners/Builder/Developer /Licensed Architect/Engineer / Structural Engineer have given the Building Completion Notice that the building has been completed as per the specifications of Sanctioned Plans and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective Municipal Act and Building Bye Laws/Rules issued by the Govt.
**This is to certify that the building has been inspected and is declared fit for Occupancy.**

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT AND LICENSED PERSONNEL DETAILS | | | |
| 1 | Name of the Owner | Sri. N. VARAHALU NAIDU & An Other | | |
| 2 | Developer/ Builder | M/s Padmanidhi Promotors & Developers | Lic No. | REG/1086/DEV/0207/20 |
| 3 | License Technical Person | B Balakrishna | Lic No. | 19 /2019-20 |
| B | LOCATION OF THE PROPOSED SITE | | | |
| 1 | RS/TS No. | 123/2 Part | | |
| 2 | Premises No. | Near Door No. 1-49 | | |
| 3 | Ward | Chinamushidiwada Village ward | | |
| 4 | Block No. | NA | | |
| 5 | Street | Chinamushidiwada | | |
| 6 | Locality | Zone 8 - Chinamushidivada | | |
| 7 | Town/ City | Visakhapatnam City | | |
| 8 | District | Visakapatnam | | |
| C | DETAILS OF THE COMPLETED BUILDING | | | |
| 1 | Building Permit / Proceedings No. 1086/2189/B/Z6/CDA/2018 | | Date | : 27 June, 2022 |
| 2 | a Occupancy Type | | Full | |
| | b Due date for completion of the building | | Date | : 27 June, 2025 |
| | c Date on which completion notice submitted | | Date | : 14 October, 2023 |
| | d Whether it is completed within the stipulated time | | YES | |
| | e If No, the Fine to be paid | | 0 | |
| | f Fine Paid (Rs) | | | |

| | Site Area (Sq. mtr) | As per Documents | As per submitted Plan | Road Widening | Net Area | Parking Area |
|---|---|---|---|---|---|---|
| 3 | | 3,520.74 | 3,055.91 | 971.73 | 2,084.18 | 0.00 |

| | D BUILDING WISE DATA | | | | |
|---|---|---|---|---|---|
| 1 | Building Name | PROPOSED (BUILDING) | | | |
| 1.1 | Use of the Building | As per Sanctioned Plan: Residential | | As per Completed Building Plan: Residential | |
| | No. of Floors | Cellar | Stilt | Ground | Upper Floors |
| 1.2 | a As per Sanctioned Plan | 0 | 0 | 1 | 5 |
| | b As per Completed Building Plan | 0 | 0 | 1 | 5 |
| | Floor Area (m2) | | | | |
| 1.3 | a As per Sanctioned Plan | 0.00 | 0.00 | 1,063.10 | 5,381.85 |
| | b As per Completed Building Plan | 0.00 | 0.00 | 1,063.10 | 5,381.85 |
| | Parking Area (m2) | | | | |
| 1.4 | a As per Sanctioned Plan | 1,308.59 | 0.00 | 0.00 | 0.00 |
| | b As per Completed Building Plan | 1,308.59 | 0.00 | 0.00 | 0.00 |
| | Setbacks(m) | | | | |
| 1.5 | a As per Sanctioned Plan | 3.00 | 4.93 | 8.85 | 3.00 |
| | b As per Completed Building Plan | 3.00 | 4.93 | 8.85 | 3.00 |
| | c Extent of deviation in % | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 1.6 | Height (m) | As per Sanctioned Plan 17.95 | | As per Completed Building Plan 17.95 | |
| 5 | Authority Remarks | | | | |



### తీసుకున్న అనుమతులకు వ్యతిరేకంగా నిర్మాణం..

మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి జి+5 అనుమతులు తీసుకున్నారు. గ్రౌండ్ పార్కింగ్‌కు వదలి, ఫస్ట్, సెకెండ్, థర్డ్, ఫోర్త్, ఫిఫ్త్ ఫ్లోర్లల్లో 60 రెన్సిడెన్సియల్ ప్లాట్లకు పర్మిషన్ తీసుకొని, థర్డ్, ఫోర్త్, ఫిఫ్త్‌లో ఫ్లోర్‌లకు రెసిడెన్సియల్ ప్లాట్లగా ఉపయోగించి, ఫస్ట్, సెకెండ్ అంతస్థులను ప్లాన్‌కు విరూద్ధంగా పక్కా కమర్షియల్ షాపులను మార్చడమే కాకుండా థర్డ్ ఫ్లోర్‌లో కూడా 5నుంచి ఆరు ప్లాట్లు ఆఫీసుల అద్దెకు ఇవ్వడంతో 60 ప్లాట్లల్లో 35 ప్లాట్లు రెసిడెన్సియల్స్, మిగిలిన 25 ప్లాట్లను కమర్షియల్ షాపులగా మార్చేశాడు.

### ఆక్యుపెన్సి సర్టిఫికెట్ అంటే..

ఒక ఇంటిని కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా ఆక్యుపేషన్ సర్టిఫికెట్ అవసరం. ఏదైనా కొత్త ఆస్తిని కొనుగోలు చేసేప్పుడు ముందుగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ను తీసుకోవాలి. అసలు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ను స్థానిక ప్రభుత్వ సంస్థల అధికారులు జారీచేస్తారు. పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన పరిధిలో, ఆమోదించిన ప్రణాళిక ప్రకారం, మునిసిపల్ చట్టాలకు అనుగుణంగా నిర్మితమైందా లేదా అనే అంశాల ద్వారా ఈ సర్టిఫికేట్ను జారీ చేస్తారు. భవన నిర్మాణానికి వర్తించే రూల్స్ ను అనుసరించి, సాధారణ నియమాలకు, ప్లానకు అనుగుణంగా భవన నిర్మాణం జరిగిందని ధ్రువీకరించే పత్రం. ఒకసారి నిర్మాణం పూర్తైతే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ)ను పొందడం, నిర్మాణదారుని భాధ్యత. ఆక్యుపెన్సి వలన మంచినీరు, శానిటేషన్, విద్యుత్ కనక్షన్లకు ఇది అవసరం అవుతుంది.

### నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్యూ చేసిన ఆక్యుపెన్సి..

పట్టణ ప్రణాళిక నిర్దేశించిన పరిధిలో ప్రణాళిక ప్రకారం, మునిసిపల్ చట్టాలకు అనుగుణంగా బిల్డింగ్ నిర్మితమైందా లేదా అనే అంశాలను దృష్టిలో పెట్టుకొని, ఆక్యుఫెన్సీ సర్టిఫికేట్ను జారీ చేస్తారు. భవన నిర్మాణానికి వర్తించే రూల్స్ ను, ప్లానకు అనుగుణంగా భవన నిర్మాణం జరిగిందని ధ్రువీకరించే పత్రం. ఒకసారి నిర్మాణం పూర్తైతే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ)ను పొందడం, నిర్మాణదారుని భాధ్యత. ఆక్యుపెన్సి వలనే మంచినీరు, శానిటేషన్, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తారు. అలాంటి ఆక్యుపెన్సి సర్టిఫికెట్ను నిబంధనలకు వ్యతిరేకంగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇష్యూ చేశారు.

### ఆక్యుపెన్సీ ఇచ్చేందుకు రూ.20 లక్షలు వసూళ్లు చేశారనే ఆరోపణలు..

పద్మనిధి ప్రమోటర్స్ మరియు డవలప్‌ర్స్ పేరుతో నిర్మిస్తున్న రెసిడెన్సియల్ అపార్టుమెంట్ టౌన్ ప్లానింగ్ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మించారు. మునిసిపల్ చట్టం 119 ప్రకారం ఈ బిల్డింగ్ కు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ రాదు. అయినా నిబంధనలకు వ్యతిరేకంగా టౌన్ ప్లానింగ్ సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్, టిపిఎస్, డిపిఓ, ఏసీబీ, డీసీపీ, సీసీపీ వరకు ప్రతి ఒక్కరూ.. కమర్షియల్ షాపులు కట్టుకోవడానికి బిల్డర్ నుంచి సుమారు రూ.20 లక్షల వరకు వసూలు చేసి పంచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### జివిఎంసి ఖజానాకు రూ.30 నుంచి రూ.50లక్షల్లో గండి..

రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ అనుమతులు తీసుకొని, బిల్డర్ రెసిడెన్షియల్ ప్లాట్లుకు బదులు కమర్షియల్ షాపులగా ఇష్టారాజ్యంగా మార్చేశాడు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్ట్ 1955 ప్రకారం అండర్ సెక్షన్ 441, 442 ప్రకారం ఏదైనా బిల్డింగ్ రెసిడెన్షియల్ తీసుకొని, దానిలో కొంత భాగమైన లేదా మొత్తమైన కమర్షియల్ కట్టినట్లయితే మునిసిపల్ చట్టం ప్రకారం ప్రభుత్వం నిర్ధారించిన బిల్డింగ్ మరియు స్థలం విలువ ప్రకారం 10 శాతం ఫీజులు గవర్నమెంట్ చెల్లించాలి. అంటే 3053.32 స్క్వేర్ మీటర్స్ ను స్క్వేర్యాడ్స్ తో గుణించితే వచ్చే స్థలము యొక్క మొత్తం విస్తీర్ణానికి అక్కడ మార్కెట్ వాల్యూ ప్రకారంగా సుమారు రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు ప్రభుత్వానికి ఫీజులు చెల్లించాలి. అందుకే బిల్డర్ తెలివిగా టౌన్ ప్లానింగ్ అధికారులతో లాలూచీపడి సుమారు రూ.20 లక్షలు ముడుపులు చెల్లించి, ఆకుపెన్సి సర్టిఫికెట్ పొందిన ట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆక్యుపెన్సి ఇష్యు చేయడం వలన జీవీఎంసీ ఖజానాకు లక్షల్లో గండి పడింది.

### గ్రీవెన్స్ లో ఫిర్యాదు సారాంశం..

ఈ బిల్డింగ్ పై 2025 మార్చి 24వ తారీఖున (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) ప్రజా గేవెన్స్ కి ఫిర్యాదు చేయగా టౌన్ ప్లానింగ్ ఇచ్చిన వివరణ ఈ క్రింది శ్రీ రెడ్డి వెంకటరావువారు, జివియంసి జోన్-8, 97వ వార్డు, సర్వేనెం 123/2P లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణము చేసియున్నారు. మరియు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ను రద్దు చేసి, జరిమానా వసులు చేయించాలని గ్రీవెన్స్ దరఖాస్తు నందుతెలిపియున్న..గ్రీవెన్స్ దరఖాస్తు ననుసరించి సదరు స్థలమును పరిశీలన చేయగా శ్రీ వరహాలు నాయుడు మరియు ఇతరులు వారు సెల్లార్ంగ్రౌండ్ ఫ్లోర్o5 అప్పర్ ఫ్లోర్స్ అపార్ట్మెంట్ భవనమునకు బిఎ నెం.1086/2189/B/Z6/CDA/2018, తేదీన అనుమతులు ఇచ్చామని, జూన్ 19, 2024 న అక్యుపెన్సీ సర్టిఫికేట్ రిలీజ్ చేసియున్నారని మా పరిశీలనలో తేలింది. మరియు సదరు నిర్మాణము పై టౌన్ ప్లానింగ్ సిబ్బంది తనిఖీ చేయగా బిల్డింగ్ యజమాని నిర్మాణము నందు గ్రౌండ్ ఫ్లోర్లో 2 యూనిట్స్ మరియు మొదటి అంతస్తు నివాస భవనమునకు బదులు కమర్షియల్ నిర్మాణము చేశారని, చట్టపరంగా యు/ఎస్.441, 443 రీడ్ విత్ సెక్షన్ 461, 452(1), 452 (2) మరియు 461 (4) ఆఫ్ ఏపీఎంసీ యాక్ట్ -1994, 25 యూజ్ ప్రకారము చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులిచ్చిన నోటీసులు ఏమని ఇచ్చారో.. ఎంత ఫీజు కట్టాలని ఇచ్చారో త్వరలో తెలియజేస్తాం!




## నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న బెహరా భాస్కరరావు





**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 8 :** జీవీఎంసీ 91వ వార్డు, చిన బుచ్చిరాజుపాలెం, బాజీ జంక్షన్లో శ్రీ కోదండరామ సేవా సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం, శివాలయం, షిరిడి సాయినాథ ఆలయ ప్రాంగణంలో శ్రీ నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో బెహరా భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, బల్లంకి వెంకటరావు, కనకరాజు, వై.శ్రీను, పి.ఎన్. రాజు, భాగ్యలక్ష్మి, శ్రీ కోదండరామ సేవా సంఘం కమిటీ సభ్యులు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డికే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ చేతుల మీదుగా చీరలు పంపిణీ





**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 8 :** పెందుర్తి నియోజకవర్గం పరిధి, జీవీఎంసీ 88వ వార్డు, కోటనరవ ప్రాంతంలో దొడ్డి కృష్ణా 22వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వగ్రామం అయినా కోటనరవ తన ఇంటి దగ్గర డికే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ తండ్రి జ్ఞాపకార్థం పేదవాళ్ళకి చీరలు, అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, దొడ్డి సాయి, ఆళ్ల పైడిరాజు, 60వ వార్డు కార్పొరేటర్ పీ.వి.సురేష్, దాడి నూకరాజు, దాడి నాగ సూరి అప్పారావు, మళ్ళా రవాణా, మళ్ళా బంగారు నాయుడు, పి.నూకరాజు, ఏ.జాగియ్యమా, ఏ.నాయుడు, ఏ.సత్య అప్పారావు, దొడ్డి సతీష్, కె.ధనరాజు, కె.సత్తిబాబు, శంకరరావు, ఎస్.గణేష్ బాబు, దొడ్డి నాగు, కర్రీ శ్రీను, మురళి, చక్రి, నరేష్ తులసి, ఉమ, డి.సరసింగ్, మళ్ళా అప్పలరాజు, గౌరి, రాంబాబు, ఎం.నరసింగరావు, మద్దాల నాయుడు, అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాక్షి చానెల్‌పై టిడిపి మహిళ నేతలు పోలీసులకు ఫిర్యాదు

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 8:సాక్షి చానెల్ లో ప్రసారమైన ఓ డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో కొంతమంది వ్యక్తులు మహిళలపై తీవ్రస్థాయిలో కించపరిచే, నీచమైన వ్యాఖ్యలు చేయడం, అలాగే ఆ వ్యాఖ్యలను ఛానెల్ లో ప్రసారం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని,ఈ చర్యలు మహిళల మనోభావాలను గాయపరచడమే కాక, రాష్ట్ర రాజధాని అమరావతి పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోర్ర విజయరాణి, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, సర్పంచ్‌లు కూడా శ్రీలక్ష్మి, లకే పార్వతమ్మ, ఎంపిటిసి సభ్యురాలు పసుపులేటి నాగమణి, మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ బొడ్డేటి వరలక్ష్మి, పార్లమెంట్ టీడీపి కార్యవర్గ సభ్యురాలు డిప్పల కుమారి, గబ్బడ కుమారి (పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి) కలిసి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాడేరు వారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ఇలాంటి వ్యాఖ్యలు అవమానంగా నిలుస్తున్నాయి. మహిళల గౌరవాన్ని కాపాడటమే కాక, రాష్ట్ర రాజధాని అమరావతి యొక్క చరిత్ర, గౌరవాన్ని కించపరచే ప్రయత్నాలు అరికట్టాల్సిన అవసరం ఉంది. పోలీసు శాఖ దీనిపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి” అని కోరారు.



# పిసా నిబంధనలను తుంగలో తొక్కుతున్న అధికారులు

## విదేశీ పర్యటన అనంతరం నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న దాడి రత్నాకర్



**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 8:**కుటుంబ సమేతంగా అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా స్వదేశానికి విచ్చేసి నేరుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దాడి రత్నాకర్. కార్యక్రమం అనంతరం దాడి రత్నాకర్ ని అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు జిల్లా టిడిపి యువ నాయకులు రేబాక ఇంద్ర కుమార్ సాలువతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు జిల్లాలో రానున్న విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ ఎస్టీ విద్యార్థులు సమస్యలు విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులుకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించే విధంగా పూర్తి చర్యలు కోరారు.

## ఉత్సాహంగా యోగ లో పాల్గొన్న వయోవృద్దులు

- ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి
- జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య





**అనకాపల్లి,పెన్ పవర్, జూన్ 08:** ఉత్సాహంగా యోగ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్దులు, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి అని జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక యోగా ప్రదర్శన కార్యక్రమం అనకాపల్లి పట్టణం జార్జ్ క్లబ్ లో నిర్వహించారు. ఈ యోగా ప్రదర్శన లో యోగ గురువులు మంగియ్య, దొరమ్మ నాయుడు, బి అప్పారావు లు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చున్నారు. వయోవృద్దులు యోగాసానాలు వేయడం వలన వారి ఆరోగ్య వంతగా ఉంటారన్నారు.
ఈ యోగా ప్రదర్శన లో వయోవృద్దులు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గౌరీపతి, పెద్దఎత్తున వయోవృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర మోడల్ గ్రామంగా సోమవారం



**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 8:**జనసేన పార్టీ కార్యాలయంలో మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి యొక్క ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలని ఇందుకు కశింకోట మండలం సోమవరం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసే తేదీ 10,11 జూన్ నెలలో అన్ని శాఖ లకు సంబందించిన ప్రభుత్వ అధికారులతో 2 రోజుల పాటు ప్రభుత్వ పథకాల నిర్వహణ పై అవగాహన అలాగే వాటికీ గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం అంశాలపై సమావేశాలు ఉంటాయని తెలిపారు, అలాగే గ్రామంలో ఉదయం యోగాబ్యాసంతో కార్యక్రమం ప్రారంభం చేసే ప్రకృతి వైద్యం, మానవ జీవన ఆహారపు అలవాట్లపై ఒక గంట పాటు సదస్సు, గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, యువతకు క్రీడలు పోటీలు, మహిళలకు క్రీడలు మరియు ముగ్గుల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అలాగే గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తగిన అన్ని కార్యక్రమలను అక్కడ నిర్వహిస్తామని తెలిపారు, ఇందుకు అందరు సమిష్టిగా కృషి చేసే అక్కడ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి తదుపరి వారి వారి గ్రామాలలో ఈ కార్యక్రమల నిర్వహణకి ప్రణాళిక రూపాకల్పన చేయాలనీ తెలిపారు

- గ్రామీణ గిరిజన అభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన
- జీకే వీధి మండల పిసా కార్యదర్శి గణేష్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 8:**పిసా పరిధిలో ఉన్న సుమారు పదివేల గిరిజన జనాభా కలిగిన గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోకుండా అధికారుల నిర్లక్ష్యపు పాలనలో కూరుకుపోతున్నాయి. పంచాయతీ అధ్యక్షులు మరియు కార్యదర్శులు పిసా నిబంధనలను ఉల్లంఘిస్తూ, కమిటీకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పిసా చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక పిసా కమిటీ సమ్మతితో మాత్రమే జరగాలి. కానీ ఇప్పటివరకు మండల స్థాయిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై పిసా కమిటీకి కార్యాచరణ ప్రణాళికలు ఇవ్వకపోవడం పిసా చట్టానికి విరుద్ధంగా ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల పిసా కార్యదర్శి గబులంగి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అధికారుల తీరు పిసా చట్టాన్ని తుంగలో తొక్కినట్లుగా ఉంది అని స్థానిక గిరిజనుల అభిప్రాయాలు తీసుకోకుండానే నిర్ణయాలు తీసుకోవటం అన్యాయమని, పిసా కమిటీ సమ్మతితో మాత్రమే అభివృద్ధి కార్యచరణ కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇటువంటి వ్యవహారం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా కుంటుపడుతున్నాయి.ఈ పరిస్థితి పిసా చట్టం ఉద్దేశాలను పూర్తిగా వ్యతిరేకించేలా ఉంది. పిసా చట్టం లక్ష్యం ౧ గిరిజనుల ఆత్మనిర్బంధాన్ని పెంపొందించడం, స్థానికంగా పాలనలో పాల్గొనడానికి అవకాశమివ్వడం. కానీ ఇక్కడ అధికారుల చర్యలు స్థానిక హక్కులను కూల్చివేస్తున్నాయనడం అతిశయోక్తి కాదు. అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజా ప్రతినిధుల పేసా కమిటీ సభ్యుల సహకారంతో ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం. ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులను పక్కకు నెట్టబడుతున్న పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.మండల స్థాయిలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై తక్షణమే సమగ్ర నివేదికను అధికారులు పిసా కమిటీకి ఇవ్వాలని, తద్వారా పూర్తి పారదర్శకతకు తోడ్పడాలని గణేష్ సూచించారు.



## అంగరంగ వైభోగం శ్రీ స్వామివారి స్వాతి హెూమం







- వేదమంత్రాలతో పులకించిన సింహగిరి పరవశించిన భక్తజనం
- విశేష ఏర్పాట్లు చేసిన ఆలయవర్గాలు ఇఓ వేంద్ర త్రినాధరావు

**సింహచలం, పెన్ పవర్, జూన్ 8 :** వేదమంత్రాలతో పులకించిన సింహగిరి, భక్త జనం కోలాహాలంగా మారింది. దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహచలం, శ్రీవరహా లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల కోలాహాలం నెలకొంది. ఆదివారం సింహగిరి భక్తులతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహద్రినాధుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా 109 జంటలు స్వామివారి స్వాతి హెూమాన్ని వీక్షించారు. ఆలయ అర్చకులు తెల్లవారుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధానలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయ ఉత్తర రాజగోపురం వద్ద గల గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఆస్తాన మండపంలో ఆశీనులను చేసి ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజుస్వామి, మరోవైపు శ్రీ సుదర్శన చక్ర, పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండపం, బింభారాధనలు పూర్తి చేశారు. అనంతరం భక్తులచే నృసింహస్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక అగ్ని ప్రతిష్టాపన, పంచశుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి, యజ్ఞప్రసాద వితరణ అనంతరం భక్తులంతా సింహాద్రినాధుడును దర్శించుకుని సేవించుకున్నారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ స్వామివారి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.

## జడ్.పి.హెచ్.ఎస్ లో ఘనంగా సరస్వతి దేవి విగ్రహావిష్కరణ...





### పాఠశాలలకు పూర్వపు విద్యార్థుల సహాయ సహకారాలు అవసరం....

### రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయి మాస్టర్.....

**నాతవరం,పెన్ పవర్ (జూన్ 08):** పాఠశాలల అభివృద్ధికి పూర్వపు విద్యార్థులు సహాయ సహకారాలు అందిస్తే మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయి మాస్టర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఏర్పాటు చేసిన చదువులు తల్లి సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణను సాయి మాస్టర్ మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సాయి మాస్టర్ మాట్లాడుతూ స్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం,అది నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. పాఠశాలలకు అవసరమైన విగ్రహాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయడానికి సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాలు బాబు, స్కూలు ప్రధానోపాధ్యాయులు కే సత్యనారాయణ,గ్రామ పెద్దలు పైల పోతురాజు, అంకంరెడ్డి రాంబాబు, అప్పిరెడ్డి మాణిక్యం,అంకం రెడ్డి చిన్నబ్బాయి,పైల సూరిబాబు,సన్ సైన్ స్కూల్ అధినేత అరవ సునీల్,శెట్టి లోవ,ఇటంశెట్టి సీతారాం,శెట్టి గోపి,రెడ్డి వరహాల బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,పోలుపర్తి శ్రీనివాసరావు, చింతకాయల గిరిబాబు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### ఇకపై మిడ్ డే మీల్స్, అంగన్‌వాడీ సరుకులు

## రేషన్ షాపుల నుంచే తీసుకోండి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 8:**గూడెం కొత్త వీధి మండలంలో మిడే మీల్స్ మరియు అంగన్‌వాడీ సరుకుల పంపిణీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు ఇంటింటికి రేషన్ వాహనాల ద్వారా సరఫరా చేసిన ఈ సేవలు ఇకపై మండలంలోని రేషన్ షాపుల నుంచే పంపిణీ చేయనున్నట్టు సమాచారం.గత నాలుగేళ్లుగా ఈ మండలంలో ఉన్న 172 ప్రభుత్వ పాఠశాలలు, 203 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత వాహనాల ద్వారా మిడే మీల్స్, అంగన్‌వాడీ సరుకులు అందించేవారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పథకాన్ని రద్దు చేయడంతో ఈ సేవలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా ఎండియూ యూనియన్ గూడెం కొత్త వీధి శాఖ తెలియజేయడం ఏమిటంటే %-% సంబంధిత 272 మంది పాఠశాల ఉపాధ్యాయులు మరియు 203 మంది అంగన్‌వాడీ టీచర్లు తమకు కేటాయించబడిన రేషన్ షాపులకు వెళ్లి మిడే మీల్స్ మరియు ఇతర సరుకులను స్వయంగా తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కొందరు మారుమూల ప్రాంతాల వినియోగదారులకు వాహనాల రద్దు విషయం తెలియకపోవడంతో వారు ఫోన్ ద్వారా సమాచారం కోరుతున్నారని, ఈ గందరగోళాన్ని ప్రభుత్వం తొలగించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పథకానికి సహకరించిన ఉపాధ్యాయులు, వాహనదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండియూ అధ్యక్షుడు రీమల పాల్ మాట్లాడుతూ "ప్రస్తుత ప్రభుత్వం ఒప్పందం ప్రకారం మా వాహనాలకు రావలసిన బకాయిలు, ఇన్సూరెన్స్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ నెల నుంచి బ్యాంకులు ఈఎంఐలు కట్టాలని ఫోన్లు చేస్తుండటంతో వాహనదారులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే రేషన్ వాహనాల రుణాలు పూర్తిగా మాఫీ చేసి, బ్యాంకు లోన్లను క్లియర్ చేయాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు.

### రాయపురాజు పేట సచివాలయం లో

### యోగంద్ర లో భాగంగా మేము సైతం అంటూ

## యోగలో పాల్గున్న సర్పంచ్ , వీఆర్వో





**చోడవరం** పెన్ పవర్ **జూన్ 08**చోడవరం **మండలం** రాయపురాజు పేట సచివాలయం లో యోగంద్ర లో భాగంగా ప్రజలు పాలుగు న్నారు ప్రజలతో పాటు మేము సైతం అంటూ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్,సర్పంచ్, వీఆర్వో యోగలో పాల్గున్నారు, సూర్యనమస్కారము ఎలా చెయ్యాలి వాటివల్ల మనకు జరిగే లాభం ఏంటి అని సచివాలయం ఏఎన్ఎం వివరించారు యోగాలో సచివాలయం వెటర్నర్ డాక్టర్, వెల్ఫేర్ అసిస్టెంట్ , డిజిటల్ అసిస్టెంట్ , మహిళా పోలీస్, సెక్రటరీ పాల్గున్నారు